# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

శనివారం 8 నవంబర్ 2025 పేజీలు 8




మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సామూహిక గీతాలాపనలో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, డిఆర్ఓ హరిప్రియ..

# "వందే మాతరం" గీతానికి 150 ఏళ్లు..!

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సామూహిక గానంతో ఆలపించిన అధికారులు..



**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, నవంబర్ 7:**"వందే మాతరం" జాతీయ గీతాన్ని రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సామూహిక గానం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియాలతో కలిసి "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు.. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "వందే మాతరం" గీతం స్వాతంత్ర్య సమరయోధుల్లో జాతీయ భావోద్వేగాలకు నాంది పలికిందని, నేటి తరానికి దేశభక్తిని చాటి చెప్పే ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, టిఎస్ఎస్ కళాకారులు, ఇతర విభాగాల సిబ్బంది పాల్గొన్నారు..

# నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లీహిల్స్? ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించుకోవాలని ఓటర్లను మంత్రి వివేక్? వెంకటస్వామి కోరారు. శుక్రవారం (నవంబర్7)సాయంత్రం ఓటర్లు, కార్యకర్తలతో సమావేశం అయిన మంత్రి.. నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ గెలుపుతో నే అభివృద్ధి జరుగుతుందన్నారు. గత పదేండ్లలో బీఆర్ ఎస్ ప్రభుతవం ఎలాంటి అభివద్ధి పనులు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 70 శాతం పనులు జరుగుతున్నాయన్నారు. నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటే నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ ఎస్ , బీజేపీ ఒక్కటయ్యాయని ఆరోపించారు

-2 లో



## చేవేళ్ల బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**చేవెళ్ల బస్సు ప్రమాద సంఘటనలో మరణించిన 19 మందికి ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 7న వికారాబాద్ జిల్లా యాలాల మండలము ప్యార్కంపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ముగ్గురు అక్కచెల్లెళ్ల కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ చేవెళ్ల బస్సు ప్రమాదం జరగడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ప్రమాదం జరిగిన తర్వాత రోడ్లు మరమ్మత్తులు చేయడమేంటని ప్రశ్నించారు. ముందే ఈ రోడ్డు మరమ్మత్తు చేపట్టితే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, 19 మంది కుటుంబాలు రోడ్డున పడేవి కావన్నారు కవిత. బాధితులను పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాను వారికి అండగా నిలుస్తానని చెప్పారు.నవంబర్ 3న చేవేళ్ల సమీపంలోని

-2 లో

# ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు.. పార్టీ ముఖ్య నాయకులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి
- ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయాలని సూచన



**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో పార్టీ ముఖ్య నాయకులకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన సూచించారు. జూబ్లీహిల్స్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, మరియు అందుబాటులో ఉన్న మంత్రులు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఓటింగ్‌కు మరో నాలుగు రోజుల సమయం మాత్రమే ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొత్తం మంత్రులందరికీ బాధ్యతలు అప్పగించారు.

-2 లో

### కిషన్ రెడ్డి, కేటీఆర్..

# హైదరాబాద్ బ్యాడ్ బ్రదర్స్



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ హయాంలోనే హైదరాబాద్ అంతర్జాతీయ నగరమైందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. హైదరాబాద్ అభివృద్దిని అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి..కేటీఆరేనని చెప్పారు రేవంత్. అభివృద్దిని అడ్డుకునే కేటీఆర్,కిషన్ రెడ్డి హైదరాబాద్ బ్యాడ్ బ్రదర్స్ అని అన్నారు. కిషన్ రెడ్డి, కేటీఆర్, హైదరాబాద్ లో మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, ట్రిపుల్ ఆర్ ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి..కేసీఆర్,కేటీఆర్ లకు లొంగిపోయారని విమర్శించారు. హైదరాబాద్ లో చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయంటే..

-2 లో

# కిషన్ రెడ్డి, కేటీఆర్..హైదరాబాద్ బ్యాడ్ బ్రదర్స్

- మొదటి పేజి తరువాయి

అవి కాంగ్రెస్ తెచ్చినవేనన్నారు. హైదరాబాద్ ప్రజలు 2004 నుంచి 2014, 2014 నుంచి 2024 వరకు జరిగిన అభివృద్ధిని పోల్చి చూడాలన్నారు.కేసీఆర్ హైదరాబాద్ కు తెచ్చిన గొప్ప వరాలు..గంజాయి..డ్రగ్స్ అని విమర్శించారు. కేటీఆర్ హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చారని ధ్వజమెత్తారు. బీజేపీ,బీఆర్ఎస్ కలిసి హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు రేవంత్. భవిష్యత్ కోసం జూబ్లీహిల్స్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు రేవంత్.మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్.. అభివృద్ధి కోసం కాంగ్రెస్ కు ఓటెయ్యాలి . గత పదేండ్లు రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది. హైదరబాద్ లో గత 20 ఏండ్లలో జరిగిన అభివృద్ధిని పోల్చి ఓటెయ్యండి. తెలంగాణ ఏర్పడినపుడు 16వేల కోట్ల మిగులు బడ్జెట్. పదేండ్లలో రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల పాలు చేశారు. మేం మిగులు బడ్జెట్ తో రాష్ట్రాన్ని అప్పగిస్తే..కేసీఆర్ అప్పుల పాలు చేశారు. హైదరాబాద్ కు నల్సార్ వర్శిటీ, కృష్ణ జలాలు కాంగ్రెస్ ఘనతే. హైటెక్ సిటీ, ఓఆర్ఆర్, మెట్రో, ఎయిర్ పోర్టు, కాంగ్రెస్ హయాంలోనివే . కాంగ్రెస్ ముందు చూపుతోనే హైదరాబాద్ అంతర్జాతీయ నగరమైంది. ఐటీ, ఫార్మా విద్యాసంస్థలు కాంగ్రెస్ తీసుకొచ్చినవే. మన్మోహన్ ఐటీఐఆర్ ఇస్తే..మోదీ,కేసీఆర్ రద్దు చేశారు. ఐటీఐఆర్ వచ్చి ఉంటే వేలాది నిరుద్యోగులకు ఉద్యోగాలొచ్చేవి. 2014u24 నుంచి జరిగిన అభివృద్ధి ఏంటో చెప్పాలి.హైదరాబాద్ అభివృద్ధిపై మోదీ, కిషన్ రెడ్డి, కేటీఆర్ చెప్పాలి. సెక్రటేరియట్ లో పోచమ్మ టెంపుల్, మజీద్ కూలగొట్టింది కేసీఆర్ కాదా? అని ప్రశ్నించారు రేవంత్.

కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ రూం, ప్రగతి భవన్ కేసీఆర్ కోసమే. కాళేశ్వరం కట్టడం కూలడం మూడేండ్లలో జరిగిపోయింది. రూ.2వేల కోట్లతో కొడుకు కోసం

కేసీఆర్ కొత్త సెక్రటేరియట్ కట్టించారు. కొడుకును సీఎం చేయాలని వాస్తుబాగు లేదని పాత సెక్రటేరియట్ కూల్చాడు. ప్రతిపక్ష నాయకులను సీసీ కెమెరాల్లో చూసేందుకు కంట్రోల్ రూం. కొత్త సెక్రటేరియట్ తో ప్రజలకు నయా పైసా లాభం ఉందా. ?తనకు తాను కాపాడుకోవడం కోసమే ప్రగతి భవన్ లో బుల్లెట్ ప్రూఫ్ అద్దాలు. పదేండ్ల వాళ్ళ పాలన ఇపుడు కాంగ్రెస్ పాలనతో పోల్చండి. హైటెక్ సిటీ పక్కన ఉన్న శిల్పారామం మేం నిర్మించినవే. హైదరాబాద్ దాహర్తి తీర్చేందుకు పదేండ్లు బీఆర్ఎస్ ప్లానేంటి.?. సిటీకి కృష్ణా, గోదావరి నీళ్లు తెచ్చింది మేమే అని రేవంత్ తెలిపారు..

సిటీకి మెట్రో ఎయిర్ పోర్టును తెచ్చింది వైస్, జైపాల్ రెడ్డే . సుల్తాన్ బజార్ లో మెట్రోను ఆపి వేల కోట్లు ఎల్ఎండ్ టీ నుంచి వసూలు చేశారు. ప్రజలు కట్టిన పన్నులు కేసీఆర్ ఎక్కడ ఖర్చు చేశారు. కాంగ్రెస్ తెచ్చిన ఓఆర్ఆర్ ను పల్లీబఠానీలకు అమ్ముకున్నారు. కిషన్ రెడ్డి, కేటీఆర్ హైదరాబాద్ బ్యాడ్ బ్రదర్స్. మేం ఎలివేటెడ్ కారిడార్లను నిర్మిస్తుంటే అడ్డుకుంటున్నారు. కంటోన్మెంట్లో రూ.5 వేల కోట్లతో ఎలివేటెడ్ కారిడార్లు నిర్మిస్తున్నారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటుంది ఈ బ్యాడ్ బ్రదర్సే. ఈ బ్యాడ్ బ్రదర్స్ మెట్రో విస్తరణను అడ్డుకుంటున్నారు. ఫ్యూచర్ సిటీ, మూసీ,ట్రిపుల్ ఆర్ ను అడ్డుకుంటుంది ఈ బ్యాడ్ బ్రదర్సే.

ఏడాదిన్నరలో 3 లక్షలకోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. ఎల్ అండ్ టీని బ్లాక్ మెయిల్ చేసింది కేసీఆర్ కాదా?. ఎల్ అండ్ టీ దివాళ తీయడానికి కారణం కేసీఆర్. పదేళ్లలో ఒక్క కిలోమీటర్ మెట్రో అయినా విస్తరించారా? అని రేవంత్ ప్రశ్నించారు.

కటీఆర్, హరీశ్ రావు వందలాది ఎకరాల్లో ఫామ్ హౌసులు కట్టుకుని విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు. నగరానికి కేసీఆర్ తెచ్చిన గొప్ప వరాలు గంజాయి డ్రగ్స్. హైదరాబాద్ ను డ్రగ్స్ కు అడ్డాగా మార్చింది కేటీఆర్ . జన్వాడ ఫామ్ హౌస్ లో డ్రగ్స్ పార్టీలో దొరికింది మీ బావమరిది కాదా కేటీఆర్?. పదేండ్లలో ఒక్క ఎయిర్ పోర్టు అయినా కట్టారా?. రాముగుండం, కొత్తగూడెంకు కొత్త ఎయిర్ పోర్టులు వస్తున్నాయి. రెండేండ్లలో ఓల్డ్ సిటలో రూ. 4వేల కోట్ల అభివృద్ధిపనులు జరుగుతున్నాయి. మూసీ ప్రక్షాళనపై కిషన్ రెడ్డి ఎందుకు సహకరించట్లేదు. కిషన్ రెడ్డి..కేసీఆర్, కేటీఆర్ కు ఎందుకు లొంగిపోయావ్. విష సంస్కృతి తెచ్చిన కేటీఆర్ ,విషపురుగు. 695 చెరువుల్లో 44 చెరువులను బీఆర్ఎస్ లీడర్లు మింగేశారు అని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు.

## చేవేళ్ల బస్సు ప్రమాద మృతుల కుటుంబాలకు రూ. కోటి పరిహారం ఇవ్వాలి

- మొదటి పేజి తరువాయి

మీర్జాగూడ దగ్గర టిప్పర్ లారీ బస్సును ఢీ కొట్టడంతో 19 మంది చనిపోయిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం రూ. 5లక్షలు,ఆర్టీసీ నుంచి రూ.2లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం కూడా పీఎంఎన్ఆర్ నుంచి 2 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మొదటి పేజి తరువాయి

మంత్రి వివేక్ వెంటకస్వామి. కాళేశ్వరంపై సీబీఐ ఎంక్వైరీ వేశాం.. ఇప్పటివరకు కూడా కేంద్ర ప్రభుత్వం స్పందించలేదు.. బీఆర్ఎస్, బీజేపీ చీకటి ఒప్పందం వల్లే అరెస్ట్ కావాల్సిన బీఆర్ఎస్ నేతలు బయట తిరుగుతున్నారని విమర్శించారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం మాపై ఈడీ కేసులు పెట్టించింది. అయినా మేం లెక్కచేయలేదు. ఎన్నికల్లో హామీలు గుప్పించిన బీఆర్ ఎస్ ఒక్కటికూడా నెరవేర్చలేదు.. జూబ్లీహిల్స్ ప్రచారంలో కూడా ప్రజలను మభ్యపెట్టేందుకు చూస్తోంది.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు.

## ఉప ఎన్నికల్లో చిన్నపాటి నిర్లక్ష్యం లేకుండా కలిసికట్టుగా పని చేయాలి

- మొదటి పేజి తరువాయి

ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని ఆయన సూచించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఇప్పటికే సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు గడపగడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కూడా గత నెల 31 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్డు షోలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై సమీక్షించినట్లు సమాచారం.

## నా రాజీనామా కు కారణం కూడా అదే... ఇప్పుడు ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం,

**హైదరాబాద్ పెన్ పవర్:** పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ? నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి ఆరోపించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విలేకరుల సమావేశం నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై శ్రావణి స్పందించారు. తాను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. ఒక దశలో చైర్పర్సన్ గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని అన్నారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామా కు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు.యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నంగా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకువచ్చారన్నారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారని, కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారన్నారు. పెట్రోల్ పంపుకు అన్ని




అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు.1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు.ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్న సహకారం ఉంటుందని తెలిపారు. ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ అన్న కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మర్రిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత జాతి విజయ గీతిక వందేమాతరం



నాగార్జునసాగర్: పెన్ పవర్:భారత జాతీయ విజయాతిక వందేమాతరం అని దక్షిణ విజయపురి (నాగార్జునసాగర్) ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నయీం భాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరముల సందర్భంగా భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు

కళాశాలలో విద్యార్థులు కళాశాల సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్లు జాతీయ పతాకాలతో జాతీయ గేయమైన వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భాను మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో వందేమాతరం నినాదం దేశ ప్రజలందరినీ ఐక్యం చేసిందని ఎంతోమంది త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యం అని,

ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని విద్యార్థులకు వారు ప్రత్యక్షంగా కనిపించడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలియజేశారు. సిఆర్పిఎఫ్ (%జశ్రాఖీ%) ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధనలో వందేమాతరగేయం ప్రజలలో దేశభక్తిని నింపిందని ఈనాటికీ వందేమాతర గేయం అదే స్ఫూర్తిని అందిస్తుందని విద్యార్థులతో కలిసి వందేమాతర గేయం ఆలపించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నయీం భాను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే భాష, అసిస్టెంట్ ప్రిన్సిపల్ కెప్టెన్ విజయ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు, సిఆర్పిఎఫ్ కమాండింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు ఇన్స్పెక్టర్ గిరీష్ చంద్ భట్, ఎస్సై కిమెస్సింగ్, ఎస్సై బసవరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేటీఆర్ తానా అంటే..కిషన్ రెడ్డి తందాన అంటారు



హైదరాబాద్: పెన్ పవర్:గాంధీభవన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో మాట్లాడారు.

11 వ తేదీ జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుస్తుంది. ఆ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్ననని అన్నారు.

పార్లమెంట్ లో చేసిన సహాయం కు కేసీఆర్ కు గురు దక్షిణ కింద వారి అభ్యర్థిని బలిస్తున్నారు. 2018 ఎన్నికల్లో, బిఆర్ఎస్-68,979, కాంగ్రెస్-52,975, బీజేపీ-8,517.

2023 ఎన్నికల్లో, బిఆర్ఎస్-80,549, కాంగ్రెస్-64212, బీజేపీ-25866.

2024 పార్లమెంట్ ఎన్నికల్లో, కాంగ్రెస్ కు 89,705 ఓట్లు రాగా బీజేపీ-64,673, బిఆర్ఎస్-18,405.

2023 శాసన సభ ఎన్నికల్లో, బీజేపీ 25 వేల ఓట్లు సాధిస్తే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో, అదే శాసభ సభ నియోజకవర్గం నుండి 64 వేల ఓట్లు బీజేపీ కి ఎలా వచ్చాయని ప్రశ్నించారు.

2023 శాసన సభ ఎన్నికల్లో 80 వేల ఓట్లు వస్తె పార్లమెంట్ లో బిఆర్ఎస్ కు కేవలం 18 వేల ఓట్లు ఎలా వచ్చాయి. ఎన్నికల ఫలితాలు వెబ్సైట్ లో చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది.

పార్లమెంట్ లో మీకు బిఆర్ఎస్ మద్దతు ఇస్తే శాసన సభలో బిఆర్ఎస్ కు మీరు మద్దతు ఇవ్వడం వల్లే లోపాయికారి ఒప్పందం వల్లే ఓట్లు పెంచుకోవాలిగారు. 2019 నుండి మీరు కేంద్ర మంత్రి గా ఉన్నారు..ఇప్పుడు బిఆర్ఎస్ కు ఉప ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారు. కేటీఆర్ తానా అంటే..కిషన్ రెడ్డి తందాన అంటారు. గత ఎన్నికల్లో 25 వేల ఓట్లు వచ్చాయి ఇప్పుడు అన్ని ఓట్లు తెచ్చుకోగలరా అని కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్న? మీకు 6 శాతం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ వస్తది. ఇప్పుడు ఉప ఎన్నికల్లో డిపాజిట్ తెచ్చుకోగలరా. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ కి 10 వేల ఓట్ల కంటే ఎక్కువ రావు. కిషన్ రెడ్డి తక్కువ ఓట్లు వస్తె ఏం చేస్తావో చెప్పాలి. బీజేపీ నాయకత్వాన్ని కోరుతున్న మీ నాయకులు బిఆర్ఎస్ తో లోపాయికారి చేసుకొని పని చేస్తున్నారు. పార్టీని నమ్ముకొని కష్టపడుతున్న వారిని సమాధి చేస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ మద్దతు తీసుకున్న కిషన్ రెడ్డి. కవిత ఎప్పటి నుండో చెప్తున్నారు బిఆర్ఎస్ ను బీజేపీ లో విలీనం చేసే కుట్ర జరిగిందని, కంటోన్మెంట్ ఉప ఎన్నికల మాదిరి కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించండని అన్నారు. బిఆర్ఎస్ మాదిరి కక్ష సాధింపు ధోరణి మాకు లేదు. వాళ్ళు ఇంకా ప్రభుత్వం లోనే ఉన్నాం అనుకోని నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. మీరు బిఆర్ఎస్ తో కుమ్మక్కు అయ్యారని కార్యకర్తలు అడుగుతున్న దానికి బీజేపీ సమాధానం చెప్పాలని అన్నారు.

# కర్లపాలెం లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు



హైదరాబాద్ పెన్ పవర్:కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలోని ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ, పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిద్దీన్ బేగ్, ఆర్మీ బాజి, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష పాల్గొన్నారు.

# వందేమాతరం గీత ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి



సిద్దిపేట పెన్ పవర్:భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో అన్ని వర్గాలు పాడింది వందేమాతరం గీతం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అన్నారు. ప్రభుత్వ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వందేమాతర గీతం సామూహిక ఆలాపన కార్యక్రమాన్ని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. బ్రిటిష్ వారు భారతదేశంలోని ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలిస్తున్న సమయంలో 150 సంవత్సరాల క్రితం దేశంలోని కవులందరూ ప్రజలను ఏకం చేసే అనేక ప్రయత్నాలను చేశారు. దానిలో భాగంగా బంకించంద్ర చటర్జీ బెంగాలీలో ఆనందమఠ్ గ్రంథంలో వందేమాతరం గీతాన్ని రచించడం జరిగిందని అన్నారు. మనము భూమిని మాతతో పోలుస్తాము కాబట్టి భారత్ దేశాన్ని కూడా మాతగా భావిస్తూ వందేమాతరం గీతాన్ని దేశ ప్రజలను ఐక్యం చేయడానికి రచించారని అన్నారు. వందేమాతర గీతం ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరినీ ఏకం చేసి ఉత్తరం నుంచి దక్షిణం వరకు, తూర్పు ఉండి పశ్చిమ వరకు దేశాన్ని సమైక్యం చేయడానికి ఎంత దూరం పడిందని, బెంగాల్ విభజన సమయంలో జరిగిన వందేమాతరం ఉద్యమంతో పాటు స్వాతంత్ర ఉద్యమంలోని క్విట్ ఇండియా, దండి యాత్ర తదితర అన్ని ఉద్యమాలలో ఒక ముఖ్య నినాదం గా వందేమాతరం నిలిచిందని అన్నారు. మతాలు, భాషలు, ప్రాంతాలు వేరైనా మనమందరం భారతీయులం అనే భావాన్ని మనందరిలో కలుగజేస్తూ స్ఫూర్తి నింపిన వందేమాతరం గీత ఔన్నత్యాన్ని, దేశ గౌరవాన్ని కాపాడుతూ దాన్ని రచించిన బంకించంద్ర చటర్జీనీ స్మరిస్తూ భవిష్యత్తు తరాలు వందేమాతరం గీతం గొప్ప తనాన్ని ఎప్పటికీ స్మరించేలా అందరం కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

# గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ మధ్య గొడవలు

**హైదరాబాద్: పెన్ పవర్:**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు సంచలన ఆరోపణలు చేశారు. జూబ్లీహిల్స్ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్ కన్నేశారని చెప్పారు. ఆస్తి పంపకాల్లో ఇద్దరి మధ్య ఇటీవల గొడవలు వచ్చాయన్నారు. గోపీనాథ్ మరణం మిస్టరీ అని స్వయానా ఆయన తల్లే ఆరోపించిందన్నారు. అయినా దీనిపై ముఖ్యమంత్రిసహా కాంగ్రెస్ నేతలెవరూ స్పందించకపోవడానికి కారణం ఇదేనని చెప్పారు. సీఎంకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే గోపీనాథ్ మరణంతోపాటు ఆస్తిపాస్తులపై సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్, పోలీసు అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు కొమ్ముకాస్తున్నారు...సిగ్గు చేటు. తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు కలిసి పనిచేస్తున్నాయి. కూడబలుక్కునే ఒకరికొకరు తిట్టుకుంటున్నారు. మేం ప్రచార సభలకు అనుమతి కోసం దరఖాస్తు చేస్తే జాప్యం చేస్తూ చివరి నిమిషంలో రద్దు చేస్తున్నారు. ఈరోజు మీనాక్షిపురం(రహమత్ నగర్)లో సాయంత్రం సభకు పర్మిషన్ ఇవ్వాలని ఈనెల 4న దరఖాస్తు చేసుకున్నాం. నిన్నటిదాకా దీనిపై స్పందించలేదు. కానీ పొద్దున ఫోన్ చేసి అనుమతి ఇవ్వడం లేదని, వేరేచోట పెట్టుకోవాలని చెబుతున్నారు. మేం ఎక్కడ సభ పెట్టుకోవాలో కూడా వాళ్లే మాకు చెబుతున్నరంటే ఏమనాలి?. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు మాత్రం ఎక్కడ అడిగితే అక్కడ మీటింగ్ కు అనుమతి ఇస్తున్నారు. చివరి నిమిషంలో ఎక్కడైనా అనుమతి ఇచ్చినా కండీషన్లు పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు డీజేలు పెట్టుకోవడానికి, హంగామా చేయడానికి మాత్రం అనుమతి ఇస్తారు. ఇదేం ద్వంద్వ వైఖరి?. బీజేపీ సభలకు అనుమతిస్తే... ఒక వర్గం ఓట్లు రావనే భయం కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు పట్టుకుంది. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు సీట్లను బీజేపీ గెలుచుకుంది. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవకూడదనే కుట్రతోనే మా సభలకు అనుమతి ఇవ్వడం లేదు. దొంగ సర్వేల పేరుతో బీజేపీ పోటీలో లేదంటూ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు.

గోపీనాథ్ మరణంపై సమగ్ర విచారణ జరపాలి. గోపీనాథ్ కుటుంబ సభ్యులు, ఆసుపత్రి యాజమాన్యం స్టేట్ మెంట్లను రికార్డు చేయాలి. తన తండ్రిని చూడటానికి రావొద్దంటూ బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి పువ్వాడ అజయ్ బెదిరించినట్లు గోపీనాథ్ కొడుకే ఆరోపించారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదు... స్పందించడం లేదు. ఎందుకంటే గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి ట్విట్టర్ టిల్లు మధ్య పంపకాల వ్యవ్హారం ఉంది. అందుకే కేసీఆర్ కుటుంబంపై ఉన్న కేసులపై విచారణ జరగడం లేదు. అరెస్టు చేయడం లేదు? గోపీనాథ్ ఆస్తిపాస్తుల పంపకాల్లో కేటీఆర్, రేవంత్ మధ్య గొడవలు స్టార్ట్ అయ్యాయి. వీటికోసమే వీరిద్దరి మధ్య పగలు, పట్టింపులు ఎక్కువయ్యాయి. గోపీనాథ్ చనిపోయాక ఆయన ఆస్తులను వీళ్లిద్దరూ పంచుకున్నారు. దమ్ముంటే గోపీనాథ్ ఆస్తులెన్ని? అవన్నీ ఎటుపోయాయో చెప్పే దమ్ముందా?గోపీనాథ్ మరణం, ఆస్తుల వ్యవహారంపై విచారణ జరిపించే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా? గోపీనాథ్ మరణంపై స్వయానా తల్లి ఆరోపణలపై ఇంతవరకు కాంగ్రెస్ ఎందుకు స్పందించడం లేదు?

సీఎంకు నిజంగా సంబంధం లేదని భావిస్తే..తక్షణమే గోపీనాథ్ మరణం, ఆస్తిపాస్తులపై సమగ్ర విచారణ జరిపించాలి. గోపీనాథ్ మరణం వెనుక ఏం జరిగిందో.. ఆయన ఎప్పుడు చనిపోయారు? ఎవరికి ఆలస్యంగా చనిపోయినట్లు ఆసుపత్రి యాజమాన్యం ప్రకటన చేసిందో విచారణ జరపాల్సిందే. ఎక్కడైనా ఆస్తుల పంపకాలపై కుటుంబ సభ్యులు కొట్లాడుకోవడం చూశాం. ఇక్కడ మాత్రం గోపీనాథ్ ఆస్తులపై సీఎం రేవంత్, ట్విట్టర్ టిల్లు కొట్లాడుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. గోపీనాథ్ మరణంపై ఆయన అనుచరులకు, బీఆర్ఎస్ క్యాడర్ కు కూడా అనేక అనుమానాలున్నాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో గోపీనాథ్ అనుచరులెవరూ ప్రచారం కూడా చేయడం లేదు. ప్రజలకు వాస్తవాలు అర్ధమయ్యాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పరిస్థితులు మారిపోయాయి. బీజేపీ గెలుపు తథ్యం. సర్వే నివేదికల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలు ప్రజలకు అర్ధమయ్యాయి. హర్యానా ఎన్నికలుసహా అనేక ఎన్నికల్లో బీజేపీ ఓ. డిపోతుందని సర్వేలు ప్రచారం చేశాయి. ఫలితాలు అందుకు భిన్నంగా వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ గెలిస్తే. చైన్ స్నాచర్లకు, గంజాయి విక్రేతలకు, సంఘ విద్రోహ శక్తులకు అడ్డాగా మారబోతోంది.

# రోడ్లు పై గుంతల మరమ్మత్తులు వెంటనే చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం: పెన్ పవర్:**అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొండంత దూరం ఉందని,ప్రజలతో చెలగాటం ఆడుతున్నారని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల సోమయ్య అన్నారు.శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు కరకగూడెం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిజిటల్ క్యాంపెనింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య మాట్లాడుతూ...బయ్యారం(కరకగూడెం)– తాడ్వాయి(ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడి ప్రమాదాలకు దారి తీస్తుందని,రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని ఆక్షేపించారు.జిల్లా మంత్రులు వెంటనే స్పందించి డిఎంఎఫ్ టి,సిఎస్ఆర్ నిధుల నుండి రోడ్ల పై ఏర్పడిన గుంతలను మరమ్మత్తులు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేశారు.రోడ్లు మరమ్మత్తులు చేయకుంటే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తానని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో కొమరం రాంబాబు,అక్కిరెడ్డి వెంకటరెడ్డి,రేగా సత్యనారాయణ,బైరిశెట్టి చిరంజీవి,పోగు వెంకటేశ్వర్లు,బుడగం రాము,గుడ్ల రంజిత్,అత్తె సత్యనారాయణ,మాజీ సర్పంచులు:ఊకే రామనాథం,పాయం నరసింహారావు,కొమరం విశ్వనాథం,కొమరం శ్రీను,భూక్యా అర్జున్,గొగ్గల నారాయణ,పోగు ఎల్లగౌడ్,పఠాన్ యాకుబ్ ఖాన్,ఈసం సమ్మయ్య,పులి శ్రీధర్,గుమ్మడివెల్లి ప్రసాద్,భాస్కర్,యలగొండ శ్రీను,తోలెం రామారావు,మలకం వెంకటేశ్వర్లు,గుర్రం లాలు,సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిద్ది సునీల్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతరం గీతాలాపన....

**జయశంకర్ భూపాలపల్లి.** పెన్ పవర్:దేశభక్తిని మరింతగా పెంపొందించే కార్యక్రమంగా వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.

వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు.

ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ పట్ల ప్రజల్లో ఉత్సాహం గుండెల నిండుగా జాతీయ భావం నెలకొందని ఆయన వెల్లడించారు. జాతీయ భావన, ఐక్యత, సామూహిక భావం పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఐక్యతకు దోహదపడతాయని తెలిపారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దిక్సూచి ఎర్రజెండా: సిపిఎం

**ఆత్మకూరు** పెన్ పవర్:రష్యా విముక్తి కోసమై సాగిన ఉద్యమం ప్రపంచ గతిని మార్చేసి తొలి కార్మిక రాజ్యం ఏర్పడిన రోజు అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి. సుధాకర్ లు అన్నారు.

1917 అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో నవశకారంభం, ప్రపంచ చరిత్రలో దోపిడీదారుల ఆధీనంలో రాజ్యాన్ని దోపిడి గురవుతున్న ప్రజానీకం కూల్చివేసిన రోజు సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం దగ్గర పార్టీ జెండాను పట్టణ సీనియర్ నాయకులు ఎం. రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం మనలాంటి దేశాల్లో స్వాతంత్ర పోరాటాలను రగిలించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టేందుకు తోడ్పడిందని స్వాతంత్రం తరువాత కూడా సొంత కాళ్ళ మీద నిలబడేందుకు సహకరించిందని విశాలా బాగా తాగునీటి వెన్నుదన్నుగా సాగింది. అందుకే అక్టోబర్ విప్లవం భారతీయులకు మార్గ దర్శనం మరోసారి లేను చూపిన బాటలో సాగాల్సిన అవసరం ఉందని అమెరికన్ ఆధిపత్యాన్ని తీపి కొట్టాలని అన్నారు. తామే నిర్మాతలుగా మారిన సాధారణ ప్రజలు కార్మికులు రైతాంగం సైనికులు శక్తి సామర్థ్యాలే అక్టోబర్ విప్లవం అని ఆ పోరాట స్ఫూర్తిని భారత దేశ ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ సురేంద్ర, నాయకులు ఏ కిరణ్,గణపతి, సిలార్, మల్లయ్య మల్లయ్య, పుల్లయ్య, అబ్దుల్ రజాక్, ముర్తుజా, ఖాదర్బాషా, ప్రసాద్, కలిముల్ల, జబీబుల్లా,మక్బూల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మరో ఆర్టీసీ బస్సు ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:**వరంగల్ – హైదరాబాద్ ప్రధాన రహదారిపై, ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔషాపూర్ వద్ద, కారును ఓవర్ టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టి అవతలివైపు ఆర్టీసీ బస్సు దూసుకుపోయింది. తరువాత పక్కనే ఉన్న రైలింగ్ ఢీకొట్టి ఆగిపోయింది. బస్సులోని ప్రయాణికులు సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు.

## కార్యకర్తల సంక్షేమ నిధి కుటుంబ సభ్యుడిని కోల్పోయిన వారికి ఆర్థిక భరోసా

**హైదరాబాద్ పెన్ పవర్:**బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ అనారోగ్య, ప్రమాదాలలో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వరికుంట్ల సుబ్బయ్య, పోతాపి చిన్నయ్య, ఎంబడి చెవురమ్మ, కూరాకు జై సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. అనంతరం విజయమ్మ విలేకరులతో మాట్లాడుతూ....... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న కార్యకర్తల సంక్షేమనిధి కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమాన్ని కర్తవ్యం గా భావించడం లేదని ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే 100 రూపాయల ప్రమాద బీమా చెల్లించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రమాదంలో, వివిధ అనారోగ్య కారణాలతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం చేసి ఆదుకోవడం చంద్రబాబు నాయుడు దాతృత్వానికి నిదర్శమని కొనియాడారు

## ఘనంగా వందేమాతరం గీతాలాపన

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి నేటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించాలనే ఉద్దేశంతో శుక్రవారం పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారులతో ఘనంగా వందేమాతరం గీతాలాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలో హాట్ టాపిక్ అంశం జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక. జూబ్లీ హిల్స్ ఎన్నిక , జూబ్లీ హిల్స్ లో ఉండే 4 లక్షల ప్రజల భవిష్యత్ కాదు, నాలుగు కోట్ల ప్రజల భవిష్యత్ పై ఆధారపడి ఉంటుంది. జూబ్లీ హిల్స్ ప్రజలు ఇచ్చే తీర్పు రాష్ట్ర దశ, దిశా మారబోతోందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు.



శుక్రవారం నాడు అయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి బ్రదర్స్ మాత్రమే సంతోషంగా ఉన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు. కేసీఆర్ పాలనలో వికాసం, రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక వికాసానికి , విద్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నిక. బిఆర్ఎస్ హయంలో 5,300 కోట్ల రూపాయలతో జూబ్లీ హిల్స్ లో అభివృద్ధి జరిగిందని అన్నారు.

రేవంత్ రెడ్డి ఒక బ్లాక్ మెయిలర్. ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వడం లేదని, రెండేళ్ల నుంచి కాలేజ్ యాజమాన్యాలు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరిగారు. కాలేజ్ యాజమాన్యాలను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నాడు. బిఆర్ఎస్ హయంలో 19 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాము. ఆరోగ్య శ్రీ డబ్బులు చెల్లించలేక పోవడం వల్ల , ఆరోగ్య శ్రీ బంద్ పెట్టే పరిస్థితి వచ్చింది. హైడ్రా పేరుతో బట్టి విక్రమార్క ప్రెస్ మీట్ పెట్టడం , రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేయడం. ఉద్యోగుల సమస్యల పై ఉద్యోగ సంఘాలు నోరెత్తితే కేసులు పెడుతున్నారు. రెండేళ్లలో ఏం చేశారో జూబ్లీ హిల్స్ ప్రజలకు చెప్పి ఓట్లు అడగాలి. జూబ్లీ హిల్స్ ప్రజలను రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నాడు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో రేవంత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. రేవంత్ రెడ్డి అనే ఒక బ్లాక్ మెయిలర్ కు జూబ్లీ హిల్స్ ప్రజలు గుణపాఠం చెప్పాలి. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి గెలిచింది. బిఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి వచ్చింది. సినిమా వాళ్లని జైల్లో పెట్టిన రేవంత్ రెడ్డి, జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో ఓట్ల కోసం సినీ కార్మికులకు వంగి వంగి దండాలు పెడుతున్నాడని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అరాచకం వల్లనే పీజేఆర్ చనిపోయాడు. బిఆర్ఎస్ హయంలో 60 అడుగుల ఎన్టీఆర్ విగ్రహం ఖమ్మంలో పెట్టాము. లా అండ్ ఆర్డర్ బిఆర్ఎస్ హయంలో హైదరాబాద్ లో శాంతిభద్రతలు ఎంతో అద్భుతంగా ఉండేవి. ఇప్పుడు లా అండ్ ఆర్డర్ కుప్పకూలింది. రాష్ట్రంలో 198 మర్డర్ లు జరిగాయి. 12 శాతం మహిళల పట్ల నేరాలు పెరిగాయి. రేవంత్ రెడ్డి సచివాలయంకు వెళ్ళడు. రేవంత్ రెడ్డి పోలీస్ కమాండ్ కంట్రోల్ లో కూర్చొని కమిషన్ ల మీద రివ్యూ చేస్తున్నాడు. దేశంలో అట్టర్ ఫ్లాప్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. మంత్రులే రేవంత్ రెడ్డి మాట వినరు. జూబ్లీ హిల్స్ ఎన్నికలో బిజెపి, కాంగ్రెస్ ఒకటై పని చేస్తున్నారు. బిజెపికి ఉన్న 8 మంది ఎంపీలు కేంద్రం నుంచి రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా. ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వాన్ని నిద్ర పోనివ్వడం లేదు. ఆరు గ్యారెంటీల పై నిలదీస్తున్నాము. గురుకుల పాఠశాలలో పిల్లలు పిట్టల్లా చనిపోతుంటే , మేము గురుకుల బాటపట్టి ప్రభుత్వాన్ని నిద్రలేపాము. మేము అధికారంలో ఉన్నప్పుడు పేదల కోసం పని చేశాము. ప్రతిపక్షంలో ప్రజల గొంతుకగా మాట్లాడుతున్నామని అన్నారు.


# వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

**హైదరాబాద్ పెన్ పవర్:**
అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా



ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని ,ప్రతి భారతీయుడు ఈ గీతం చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో సామూహిక వందేమాతరం






**హైదరాబాద్ పెన్ పవర్:**
సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్. లత తెలిపారు.

వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని కూడా విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీజీ కాలేజ్ విద్యార్థులకు బంగారు పతకాలు




**హైదరాబాద్ పెన్ పవర్:**
స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో చెందిన ఎంబీఏ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను బంగారు పథకాలు సాధించారు నేడు శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, విశ్వవిద్యాలయ కులపతి విష్ణుదేవ్ వర్మ మరియు ప్రొఫెసర్ సిజేరావు వైస్ ఛాన్సలర్ హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం మరియు శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఆరుగురు విద్యార్థులు 9 బంగారు పథకాలను పథకాలను స్వీకరించారు పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు దూడెం తరుణ 2019-2020 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు పొందినందుకు బంగారు పథకాన్ని సాధించారు అంతేకాకుండా ఫైనాన్స్ విభాగంలో అత్యధిక మార్కులు పొందినందుకుగాను మరొక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2019- 20 విద్యా సంవత్సరంలో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మునిగంటి మౌనిక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2020-21 విద్యా సంవత్సరంలో ఫైనాన్స్ విభాగంలో దేవులపల్లి ఉషశ్రీ బంగారు పతకాలు సాధించింది 2021-22 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మరియు ఫైనాన్సు విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను పున్నం కళ్యాణి రెండు బంగారు పథకాలను సాధించారు అదేవిధంగా 2021-22 విద్యాసంస్థల్లో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను కందూరి కళ్యాణి బంగారు పతకాని సాధించారు 2022- 23 విద్యా సంవత్సరంలో ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులకు గాను మరియు ఫైనాన్సు విభాగంలో అత్యధిక అత్యధిక మార్కులు పొందినందుకు చిట్టవేణి సాగరిక రెండు బంగారు పతకాలు సాధించారు ఈ ద్వితీయ స్నాతకోత్సవంలో పీజీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9 బంగారు పథకాలు సాధించిన పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ అధ్యాపకులు డాక్టర్ రవి డాక్టర్ ప్రసాద్ సావిత్రి అజీజ్ సల్మా సుల్తానా డాక్టర్ సుధా డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి అనిల్ కుమార్ రమ్యశ్రీ రవీందర్ తదితరులు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

# 13 వ అంతస్తు నుంచి పడి కూలీ మృతి

**హైదరాబాద్ పెన్ పవర్:**
గచ్చిబౌలి 13 అంతస్తులో పని చేస్తూ జారిపడి కూలీ మృతి చెందిన సంఘటన రాయ దుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన మేరకు. వెస్ట్ బెంగాలకు చెందిన రంజన్ బర్మన్(26) తన సోదరుడితో కలిసి మూడు నెలల క్రితం నగరానికి వలస వచ్చాడు. రాయదుర్గంలోని రాఘవ కన్స్ట్రక్షన్స్లో కూలీగా పని చేస్తూ అక్కడే లేబర్ క్యాంప్ లో నివాసం ఉంటున్నాడు. గురువారం మధ్యాహ్నం నిర్మాణంలో ఉన్న భవనంలోని 13వ అంతస్తులో సిమెంట్ ఉడుస్తుండగా సేఫ్టీ బెల్ట్ కట్టిన రాడ్డు ప్రమాదవశాత్తు ఊడి కిందపడిపోయింది. దీంతో రంజన్ జారి పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

## చర్లలో పోడు భూముల రగడ

భద్రాద్రి కొత్తగూడెం
చర్ల మండలంలోని చినముసిలేరు పంచాయతీ పరిధిలోని తిమ్మిరి గూడెం, కలివేరు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లి గ్రామాల వద్ద పోడు భూములపై మళ్లీ ఉద్రిక్తత చెలరేగింది.. తన చేల చుట్టూ అటవీ శాఖ అధికారులు జేసీబీలతో ట్రెంచ్ తవ్వకాలు ప్రారంభించడంతో ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పూర్వీకుల కాలం నుంచి సాగుచేసుకుంటున్న భూములను వదిలే ఉద్దేశం లేదని గిరిజనులు స్పష్టం చేశారు.. గతంలో ఇప్పటికే 60 ఎకరాల భూములు అటవీ శాఖ స్వాధీనం చేసుకుందని వారు ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువురితో చర్చలు జరిపారు. అధికారులు వేరే చోట భూములు చూపిస్తామని చెబుతున్నా ఆదివాసీలు ఒప్పుకోవడం లేదు. స్థానికుల ఆవేదన మేరకు సమస్య పరిష్కారం కోసం రెవెన్యూ, అటవీ శాఖల సమన్వయంతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలంటూ పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి.

## యువతే దేశ భవిష్యత్తు - చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి

**జగిత్యాల,** :యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారంకొండగట్టు జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. "విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, ముఖ్యమని" అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి," అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు, ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. సీనియర్లు%-%జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని, ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు.

## కోరుట్ల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో వందేమాతరం గీతాలాపన




**హైదరాబాద్ పెన్ పవర్:**వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా విద్యాశాఖ అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ విద్యార్థినీ, విద్యార్థులు,ఉపాధ్యాయులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సంధర్భంగా
పాఠశాల ప్రధాన ఆచార్యులు గోపు వెంకటేష్ మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర పోరాటంలో బంకిం చంద్రఛటర్జీ ప్రజలలో దేశభక్తిని,స్వాతంత్ర ఉద్యమంలో ప్రజలను ఉత్తేజ పరచడానికి వందేమాతరం గేయాన్ని రచించి ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారనీ తెలియజేశారు.

ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ అందరూ మన భరతమాతకు మనస్ఫూర్తిగా వందనం చేయాలని, అందరూ ఐక్యంగా ఉంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడపడానికి కార్యోన్ముకులు కావాలని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రబంధకారిని సమితి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన కరాటే లెజెండ్,ప్రముఖ సినీహీరో సుమన్ తల్వార్



**హైదరాబాద్ పెన్ పవర్:** పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్ లో నిర్వహించనున్న 2 వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ - 2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో %ు% కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్,జగిత్యాల కరాటే ఛైర్మెన్ మర్రిపెల్లి. లింగయ్య , సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్ , కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**
వరి ధాన్యం
కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత సూచించారు. జిల్లాలోని మల్యాల మండలం రామన్నపేట తోపాటు పోతారం, రాజారం గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్ఫలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు.వరి ధాన్యం కేంద్రంలో నిర్వాహకులు వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రైతులు వారి ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతులు ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.

రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు.ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు.

వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 18004258187 ను సంప్రదించాలని తెలిపారు.

ఈ పరిశీలనలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వికాసం- విధ్వంసానికి మధ్య జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక..



**హైదరాబాద్ పెన్ పవర్:**
హైడ్రా పేరిట జరుగుతున్న అరాచకాలు ప్రజలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా సోమాజీ గూడాలో ప్రెస్ క్లబ్ లో మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో హరీశ్ రావు మాట్లాడుతూ..జూబ్లీహిల్స్ ఉపఎన్నిక.. వికాసం- విధ్వంసానికి మధ్య ఎన్నిక జరగబోతుందని తెలియజేశారు. వికాసం గెలవాలా? విధ్వంసం గెలవాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి పాలనకు జూబ్లీహిల్స్ ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారని, కాంగ్రెస్ ను ఓడించకపోతే మరో మూడేళ్లు నరకయాతన అనుభవించాలని హెచ్చరించారు. మాజీ సిఎం కెసిఆర్ పాలనలో వికాసం అని.. కొనియాడారు. రేవంత్ రెడ్డి పాలనలో విధ్వంసం అని కెసిఆర్ అందించిన పథకాలు ఒక్కొక్కటీ రద్దవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి హయాంలో బ్లాక్ మెయిల్ పాలన జరుగుతోందని, పారిశ్రామికవేత్తలను రేవంత్ రెడ్డి ఎలా బ్లాక్ మెయిల్ చేశారో అందరికీ తెలుసు అని హరీశ్ రావు అన్నారు. కళాశాలలు నడపలేకపోతున్నామని.. యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగాయని, బకాయిలు విడుదల చేయక.. సమ్మె చేయనీయకుండా కాంగ్రెస్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. నిరవధిక సమ్మెకు దిగిన కళాశాలల్లో విజిలెన్స్ సోదాలు చేస్తున్నారని, ఆరోగ్యశ్రీ బకాయిలు విడుదల చేయకపోతే సమ్మె నోటీసు ఇచ్చారని అన్నారు. సమ్మె నోటీసు ఇస్తే ఆస్పత్రులకు నోటీసులు.. మున్సిపల్, విజిలెన్స్ దాడులు చేస్తున్నారని హరీశ్ రావు మండిపడ్డారు.

## డిసెంబరు 30 నుండి జనవరి 8వ తేదీ వరకు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో డిసెంబర్ 30 నుండి 2026 జనవరి 8వ తేదీ వరకు భక్తులకు శ్రీవారి భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పిస్తామని, ఇందుకోసం ఆఫ్‌లైన్, ఆన్ లైన్ టోకెన్ల జారీ విధి విధానాలు త్వరలో తెలియజేస్తామని టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. అంగప్రదక్షిణం టోకెన్లు ఆన్‌లైన్ పద్ధతిలో ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన కేటాయింపు వుంటుందని అన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది.

## సంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు పూర్తి చేయండి

**హైదరాబాద్ పెన్ పవర్:**అరకులోయ మండలం ఇరగాయి పంచాయతీ లోతేరు నుండి ఉరుములు ఇరగాయి పంచాయితీ బొందు గూడ చంద్ర పోద గ్రామాలకు 2014 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం బీటి రోడ్డు మంజూరు చేసింది పనులుమొదలుపెట్టి కొన్ని నెలల తర్వాత రోడ్డు మధ్యలో నిలిచిపోయింది అప్పటినుండి ఇప్పటివరకు రోడ్డు అసంపూర్తిగా మిగిలిపోయింది కాంట్రాక్టులు ఎన్నోమార్లు అధికారులకు మొరపెట్టిన ఫలితం లేకపోయింది కాంట్రాక్టర్లుఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై బిల్లులు మార్చుకొని అవినీతి పాల్పడరాని ఆ గ్రామస్తులు ఏపీ ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ వినతిపత్రం అందించారు మా రోడ్డు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పూర్తి చేయాలనిదున్నదొరకు కోరారు వర్షాకాలం వైద్యం నిమిషం అనేక ఇబ్బందులు పడుతున్నామని గర్భిణీలు అనారోగ్యం ఉన్న చాల అవస్థలు పడుతున్నామని తెలిపారు ఇప్పటికైనా ఈ బీచ్ రోడ్డు పూర్తి చేయాలని గ్రామస్తులుకోరారుజి

## నరసరావుపేటలో జాతీయ క్యాన్సర్ అవగాహన ర్యాలీ

**హైదరాబాద్ పెన్ పవర్:**జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా నరసరావుపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబుప్రారంభించారు. ర్యాలీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చు. ఇందుకోసం రకరకాల స్క్రీనింగ్ పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూతప్పనిసరిగా స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలి" అని పిలుపునిచ్చారు. ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. అందరూ రెగ్యులర్‌గా బీపీ, షుగర్ పరీక్షలు చేయించుకోవాలి.ముఖ్యంగా 50 ఏళ్లు దాటిన వారు ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు తప్పనిసరి" అని సూచించారు. క్యాన్సర్ చికిత్సల గురించి ఆయన వివరిస్తూ, "సర్జికల్ థెరపీ, కీమోథెరపీ,రేడియోథెరపీ వంటి ఆధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చేయవచ్చు" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వందేమాతరం గీతం ఆలపించిన అనంతరంర్యాలీ ప్రారంభమైంది. ఇన్‌చార్జ్ డీఎంహెచ్ఓ డాక్టర్ పద్మావతి, ఎఫ్‌డీపీ నోడల్ ఆఫీసర్ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు



**రాజన్న సిరిసిల్ల పెన్ పవర్:**ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు ఐడీఓసీలో సమావేశం.రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తిచీరలు యూనిఫామ్స్, సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల యూనిఫామ్స్,ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగాతెలుసుకునేందుకు రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందనివెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకుఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజఅభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిమహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

వస్త్ర ఉత్పత్తి పరిశీలన:

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్‌యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటితయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొన్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ హాస్టల్ ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సీజనల్ హాస్టల్ ను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండలంలో పత్తికొండ శాసన సభ్యులుకే.యి శ్యాం కుమార్ ఆదేశాల మేరకు పలు గ్రామాలలో సీజనల్ హాస్టల్స్ ను ప్రారంభించారు.మండల పరిధిలో ఎర్రగుడి,జిన్నగిరి,పగిడిరాయి,చెన్నంపల్లి,శభాస్పురం,రాంపల్లి,పెండెకల్లు గ్రామాలలో టీడీపీ మండలఅధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఏపీఎం రాధాకృష్ణ, సీసీ లు, విద్యా కమిటీ చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొని సీజనల్ హాస్టల్ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు

విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం విద్యకు ప్రాదాన్యత కల్పించి వలస వెళ్లే కుటుంబాల్లోని విద్యార్థులకు విద్యను అందించే విధంగా కృషి చేస్తుందని,పత్తికొండ శాసనసభ్యులు శ్యాం కుమార్ కేంద్రాలను సక్రమంగా

నిర్వహించాలని ఆదేశించారని కావున నేడు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని వారు తెలియజేశారు.దీనిని వలస వెల్లె తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు,

రామాంజినేయులు,నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు వెంకటస్వామి, బాలన్న,విద్యా కమిటీ చైర్మన్ రవి కుమార్,పగిడిరాయి ఈశ్వర రెడ్డి,శభాష్ పురం మోహన్,శ్రీరాములు, ఎండేకల్లు ఒలప్ప,చెన్నయ్య,కృష్ణ,ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు